విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

ఎన్నికల అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర-తాడికొండ : 2024 అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అధికారులకు తాడికొండ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం శిక్షణా తరగతులను నిర్వహించారు. సెక్టర్ ఆఫీసర్లు పోలీస్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి బూత్ పరిసరాలలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరారు. క్రిటికల్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులు బాధ్యతతో విధులను నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు. ఏవైనా అనుమానాలు ఉంటే సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు, తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం తహాశీల్దార్లు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఏ.రవీంద్రరావు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌కు గుర్తింపు కరువు

విశాలాంధ్ర-తాడేపల్లి : అంతర్జాతీయ స్థాయి జూనియర్ అథ్లెట్‌కు గుర్తింపు కరువు అయింది. తన ప్రతిభను ప్రభుత్వం గుర్తించాలని తాడేపల్లికి చెందిన బసవ సుదర్శన్ తెలిపారు. ఫుట్‌బాల్ అంటే చాలా ఇష్టం అని, తాను చదివే స్కూల్లో టీచర్ల ప్రోత్సాహంతో పాటు ప్రత్యేకంగా కోచింగ్ తీసు కోవటం వల్ల ఈ స్థాయి సాధ్యం అయిందని బసవ సుదర్శన్ తెలిపారు. జాతీయ స్థాయిలో సెలక్షన్ కేరళలో జరిగిందని, అక్కడ అన్ని రాష్ట్రాలలో ఆడామని 4వ స్థానంలో ఎంపిక కాగా ఈ నెల 29న నేపాల్‌లో జరిగే ఇంటర్ నేషనల్ ఫుట్‌బాల్ కాంపిటీషన్‌కి సెలెక్ట్ అయ్యానని తెలిపారు. గత కొవిడ్‌లో తన తల్లిని కోల్పోయిన సుదర్శన్ తండ్రి ప్రోద్బలంతో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దృఢ నిశ్చయంతో ఉన్నాడు.

మాతృశ్రీ వృద్ధాశ్రమానికి 1న శంకుస్థాపన

హాజరుకానున్న శివస్వామి

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక నల్లపాడు రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా గోశాల, శ్రీ వరసిద్ధి వినాయక సహిత శ్రీ గౌరీ దేవి సమేత కేదారేశ్వర స్వామి వార్ల దేవాలయానికి, మాతృశ్రీ వృద్ధాశ్రమం, పిల్లల ఆశ్రమం, వేద పాఠశాలకు డిసెంబర్ 1వ తేదిన ఉదయం 7.51 గంటలకు శైవక్షేత్ర పీఠాధిపతులు, భారత ధర్మ దేవత బిరుదాంకితులు శివస్వామిచే శంకుస్థాపన చేయనున్నట్లు మాతృశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆహ్వాన కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. భక్తులందరూ ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరింది.

మహాధర్నాలో ఏఐటీయూసీ నేతలు

విశాలాంధ్ర-తాడేపల్లి : విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగిన మహాధర్నాకు మంగళవారం తాడేపల్లి, మంగళగిరి నుంచి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజకవర్గ కోశాధికారి నందం బ్రమేశ్వరరావు, తాడేపల్లి ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలించిన నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా డొంకరోడ్డు, రంగా బొమ్మ సెంటర్, మూడు వంతెనలో రోడ్డు ప్యాచ్ వర్కులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా ఆ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ రామనబోయిన అజయ్ యాదవ్, పలువురు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో విజేతలుగా భాష్యం విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: చదువుతో పాటు భాష్యం విద్యార్థులు జాతీయ స్థాయిలో క్రీడల్లో గొప్పగా రాణిస్తున్నారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. ఈ నెల 26న అండర్ ఆర్మ్ క్రికెట్ టోర్నమెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా గార్గేయపురంలో నిర్వహించిన అండర్ 16 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో గుంటూరు జిల్లా జట్టుకు భాష్యం రామసేతు క్యాంపస్ విద్యార్థులు ప్రాతినిథ్యం వహించి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం భాష్యం రామసేతు క్యాంపస్లో విద్యార్థులను ఛైర్మన్ రామకృష్ణ అభినందించారు. రామకృష్ణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా జట్టుకు భాష్యం విద్యార్థులు డి. వాసుదేవ్ కెప్టెన్గా వ్యవహరించగా డి.గురుప్రసాద్, పి.మోహితెచౌదరి, వై.ప్రేరణ్ను సభ్యులుగా ఉన్నారని తెలిపారు. వారు భవిష్యత్లో మరిన్ని ఉన్నత విజయాలు అందుకోవాలని రామకృష్ణ అభినందించారు. అదేవిధంగా షేక్ మహమ్మద్ సాద్ జాతీయ స్థాయి ఎయిర్ రైఫిల్ పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు.

వృద్ధ దంపతులను దత్తత తీసుకున్న స్వాతి గౌడ్

విశాలాంధ్ర-దుగ్గిరాల : మంచికలపూడి గ్రామంకి చెందిన యేమినేని శివయ్య, ఈశ్వరమ్మ నిరుపేద వృద్ధ దంపతులు అనారోగ్య కారణంగా తినటానికి తిండి లేక అలమటిస్తున్నారని గ్రామస్థులైన యార్లగడ్డ మణికంఠ ద్వారా విజయ హెల్త్ కేర్ ట్రస్ట్‌కి సమాచారం అందింది. సమాచారం తెలుసుకున్న ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్ హుటాహుటిన వారి వద్దకు వెళ్లి వారి పరిస్థితి తెలుసుకొని వారికి ప్రతి నెల నిత్యవసర సరుకులు అందిస్తామని, వారి బాగోగులు ట్రస్టు ద్వారా చూసుకుంటామని ఆ వృద్ధులను ట్రస్ట్ ద్వారా దత్తత స్వీకరించడం జరిగింది. మొదటి విడత సహకారంగా పెద్ద వడ్లపూడి గ్రామానికి చెందిన పోలు వెంకటరమణ జన్మదినం సందర్భంగా ట్రస్టు ద్వారా వారికి నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ మణికంఠ, యార్లగడ్డ వెంకటేశ్వరమ్మ, నూతక్కి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంస్కరణలకు పూలే శ్రీకారం : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు : స్ఫూర్తిగా నిలిచిన అతి కొద్ది మంది మహానుభావుల్లో మహాత్మా జ్యోతి బా పూలే అగ్రగణ్యుడని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతి బా పూలే 113వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నగరపాలక సంస్థ అతిథి గృహం వద్ద ఉన్న విగ్రహానికి కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, కృష్ణ బలిజ, పూసల కార్పొరేషన్ చైర్పర్సన్ కోలా భవాని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ ఆనాటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి మహాత్మా జ్యోతి బా పూలే అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని భావించి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా మహిళలు విద్యాభ్యాసం చేసే విధంగా ఎంతో కృషి చేశారన్నారు. జ్యోతి బా పూలే ఆశయాలు భావితరాలు స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టిడ్కో డైరెక్టర్ కానూరి నాగేశ్వరి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూధన రావు, బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి చిరుతనగండ్ల వాసు, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ అధికారులు పాల్గొన్నారు.

బీసీల్లో ఐక్యత లేకనే వెనుకబడి ఉన్నాం: కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ పాలనలో బీసీలు అణచివేతకు గురవుతున్నారని, అనైక్యత కారణంగా అందరికీ చులకనైపోయాంమని, బీసీల ఐక్యత చాటిచెప్పడం కోసమే పార్లమెంటుల వారీగా అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నాము. డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్ర స్థాయి అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ జరుగుతుంది. అక్కడనుండి బిసిల ఐక్యత ఎలా ఉంటుందో... బిసిలను పట్టుకుంటే ఎలా ఉంటుందో ప్రభుత్వానికి చూపిస్తామని మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం స్థానిక ఎన్జీవోస్ కల్యాణ మండపంలో గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన గుంటూరు జిల్లా అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బిసి సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్ల రూపాయలు దారి మళ్లించారు. 56 కార్పొరేషన్లు పెట్టారు కానీ ఒక్క రూపాయి కూడా ఒక్క కార్పొరేషన్‌కి కూడా కేటాయించలేదన్నారు. కుల వృత్తులపై ఆధారపడిన వారికి శిక్షణ ఇచ్చినపుడే ఆర్థికంగా కాస్తయినా మెరుగుపడతాం. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ జనాభాలో సగం ఉన్న ఎదిరించడం, ప్రశ్నించడం మొదలెట్టిన రోజే మనకు భవిష్యత్తు ఉంటుందని బీసీలంతా గుర్తించాలి. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ జనాభాకు తగ్గ బడ్జెట్, అవకాశాలు, ప్రభుత్వ సాయం దక్కించుకునేలా మన బీసీలంతా ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జగన్ రెడ్డిని గద్దె దించి మన బతుకులను కాపాడుకుందాం అన్నారు. జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి బూర్ల రామాంజనేయులు, రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, జోన్ 3 బిసి విభాగం పరిశీలకులు తమ్మిశెట్టి రమాదేవి, రౌండ్ టేబుల్ పరిశీలకులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్, మల్లెల ఈశ్వరారావు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి వినయ్, జనసేన నాయకులు జ్యోతి, డా.అలా వెంకటేశ్వరరావు, వివిధ బీసీ సంఘాల నాయకులు దబ్బుకొట్టు రామకృష్ణ, తన్నీరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పొత్తు పెట్టుకుంటే మళ్లీ జగనే సీఎం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బీజేపీతో పొత్తు పెట్టుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో జగనే మళ్ళీ సీఎం అవుతారని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం స్పష్టం చేశారు. ప్రధాని మోడీ బీజేపీ నేతలు ఏపీని తీవ్రంగా మోసం చేశారని ఆరోపించారు. విభజన చట్టంలో ఉన్న అంశాలు, తిరుపతిలో మోదీ ఇచ్చిన హామీలను కేంద్రంలోని ఎన్‌డీఏ అమలు చేయలేదన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ సత్య సెక్యూరిటీస్, ఇన్ వెస్టిగేషన్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మోదీ, కేసీఆర్, జగన్‌ల మధ్య స్పష్టమైన ఒప్పందాలున్నట్లు చెప్పారు. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఉపాధి అవకాశాలను మెరుగుపరచకుండా సంక్షేమం పేరుతో వివిధ పథకాలకు డబ్బు పంపిణీ చేస్తే పేదరికం తగ్గదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ శామ్యూల్, విశ్రాంత ఏఎస్పీ, సత్య సెక్యూరిటీస్ ఎండీ కాళహస్తి సత్యన్నారాయణ తదితరులు ఉన్నారు.

పూలే ఆశయాల కోసం పని చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు గురువు మహాత్మ జ్యోతిరావు పూలే అని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా బృందావన్ గార్డెన్స్‌లోని వైఎస్సార్‌సీపీ జిల్లా, ప్రాంతీయ కార్యాలయంలో వర్ధంతి మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, కృష్ణ, గుంటూరు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్ర బాబు, షేక్ సజీల, నూరి ఫాతిమాలతో కలిసి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియా స్కూల్స్ రావాలని 1881లోనే హంటర్ కమిషన్‌కు రిపోర్టు ఇచ్చి ప్రతి గ్రామంలో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉండాలని చెప్పిన మహాపురుషుడు జ్యోతిరావు పూలే అఅన్నారు. నేడు జ్యోతిరావు పూలే ఆడుగు జాడల్లోనే సీఎం వైఎస్ జగన్ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. నిజమైన జ్యోతిరావు పూలే ఆశయాల కోసం మనందరం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మహిళ నాయకులు గనిక ఝాన్సీ, కె. భవాని, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంగం డెయిరీ రైతులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర-పొన్నూరు : చింతలపూడి గ్రామంలోని ఎంపీడబ్ల్యూఎస్ ద్వారా ఎంపిక చేసిన 48 మంది రైతులకు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ బహుమతులు పంపిణీ చేశారు. పాల ఉత్పత్తిదారుడైన బోసిన రాములు ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబానికి రూ.50 వేల డీవీసీ అభయహస్తం ద్వారా అందించారు. మాజీ సర్పంచ్ ఘంటా ప్రసాద్, అప్పికట్ల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కాట్ర సరేష్ బాబు, డెయిరీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఆర్కే చేసిన అభివృద్ధి కళ్లకు కనిపించడంలేదా?

విశాలాంధ్ర-తాడేపల్లి : పాతూరు క్రాస్ రోడ్ నుంచి నూతక్కి వరకు రూ.14 కోట్లతో రోడ్డు వేసి అభివృద్ధి చేస్తే జనసేన, టీడీపీ మండల అధ్యక్షులకు కళ్ళు కనిపించడం లేదా అని వైసీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం ఇప్పటంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇప్పటంలో రూ.12 కోట్లతో రోడ్డు వేశారని, జనసేన, టీడీపీ నాయకులు చెప్పడంపై తప్పుపట్టారు. ఇప్పటంలో రూ.1.65 కోట్లతో రోడ్డు వేశారని అన్నారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో మంగళగిరి నియోజకవర్గంలో డొంక రోడ్లు, మెయిన్ రోడ్లు, పొలాలకు వెళ్లే రోడ్లు రైతులకు ఉపయోగపడే విధంగా రోడ్లు వేసి అభివృద్ధి చేస్తే వారి కళ్ళకు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇప్పటంలో మట్టి ఎక్కడ అమ్ముకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి జనసేన, టీడీపీ మండల అధ్యక్షులుకి బహిరంగ సవాల్ విసిరారు. అవినీతి జరిగితే దమ్ముంటే నిరూపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటంలో ఇల్లు పోయాయని నిరూపిస్తే గతంలో చేసిన సవాలుకు కట్టుబడి సిద్ధంగా ఉన్నానని అన్నారు. గతంలో చెప్పిన విధంగా రూ.10 లక్షలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవుపలికారు.

సీఆర్ నగర్ ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర-గుంటూరు : నగర శివారులో ఉన్న చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) నగర్ ప్రధాన రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. సీఆర్ నగర్ కమిటీ సమావేశం మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సౌకర్యాలకు దూరంగా ఉన్న చంద్ర రాజేశ్వరరావు నగర్‌ను పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. బైపాస్‌ను కలిపే ప్రధాన రహదారిని వెంటనే చేపట్టి స్థానిక ప్రజల అసౌకర్యాన్ని నివారించాలని కోరారు. అలాగే సైడ్ కాలువలు పూర్తిగా పూడిపోవడం జరిగిందని, వాటిపై కార్పొరేషన్ అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్లు మరమ్మత్తులు చేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల పోరాటాల ద్వారా ఇంటి పన్ను, విద్యుత్ సౌకర్యాలు పొందగలిగామని, అలాగే పల్స్ సర్వే చేయించుకోగలిగామని తెలిపారు. అంతేకాకుండా సీఆర్ నగర్ ప్రాంతంలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం పోరాటాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. సీపీఐ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవా నాయక్, బాబు, బుజ్జి, మేరీ, హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాలే లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాలే లక్ష్యంగా సంగం డైరీ సంస్థ పనిచేస్తుందని సంగం డైరీ డైరెక్టర్ కంచర్ల శివరామయ్య అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. శివరామయ్య మాట్లాడుతూ అలాంటి సంస్థపై వైకాపా ప్రభుత్వం బురద జల్లడం రెండోసారి అని అన్నారు. ఇటీవలే పాల ఉత్పత్తిదారుడైన మూల్పూరు రాము అనే వ్యక్తి సంగం డైరీకి పాలుపోస్తూ బోనస్ ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేసాడు. సంగం డైరీ నిబంధనల ప్రకారమే బోనస్ ఇస్తామని, అంతేకాని రాముకి నచ్చినట్లు బోనస్‌లు ఇవ్వరని హెచ్చరించారు. సెక్యూరిటీ సిబ్బందితో గొడవపడి చిన్న చిన్న దెబ్బలుంటే పోలీస్ స్టేషన్లో సిబ్బంది మీద మరికొంతమంది మీద హత్యాయత్నం కేసు పెట్టడం దుర్మార్గమని అన్నారు. సంగండైరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర పేరుని కూడా ఎమ్మెల్యే రోశయ్య సహకారంతో ఇరికించారని ఆరోపించారు. సంగం డైరీ డైరెక్టర్ పలివేటి ధర్మారావు, గుడిమెట్ల దయారత్నం పాల్గొన్నారు.

మహిళోద్ధరణకు పూలే కృషి

విశాలాంధ్ర-మంగళగిరి: సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం నగరంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పూలేకి ఘన నివాళులర్పించారు. జ్యోతిరావ్ పూలే అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, విద్య విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త పూలే అని అన్నారు. నివాళులర్పించిన వారిలో వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి, వైసీపీ పట్టణ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రజకుల గర్జన సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి : రజక వృత్తిదారులకు సామాజిక రక్షణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి రజక వృత్తిదారునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని, లాండ్రీ వృత్తిదారులకు నెలకు 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని, రజక వృత్తిదారుల వృత్తి నిర్వహణ చెరువులు, కుంటలు, కమ్యూనిటీ హాల్ స్థలాలపై హక్కులను రజక వృత్తిదారులకి కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో వివిధ ధోబి కాంట్రాక్ట్ పనులను రజక వృత్తిదారులకు కేటాయించాలి తదితర సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3,4 తేదీలలో తాడేపల్లిగూడెం అపరాల మార్కెట్ వద్ద జరిగే రజకుల గర్జన సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు మంగళవారం తాడేపల్లి కొత్తూరు జరిగిన సమావేశంలో కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు మొర్తోట సుబ్బారావు, కొత్తపల్లి వీరాంజనేయులు, తాళ్లూరి శివయ్య, సుబ్బలక్ష్మి, రాధిక, ధనలక్ష్మి, రమణ, నాగమణి, బుల్లెమ్మ పాల్గొన్నారు.

వైసీపీ సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇప్పటంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని 1వ సచివాలయంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. గ్రామ సచివా లయంలో పంచాయతీ సెక్రటరీ ఎంఎల్ ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించగా వైసీపీ తాడేపల్లి రూరల్ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అర్హులైన పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివేకానందరెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్ అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లచ్చి తులసీదాస్, కత్తిక రాఘవరావు, మిరియాల రాంబాబు, అమరా నాగయ్య, నాగేశ్వరరావు, మోదుగుల బ్రహ్మారెడ్డి, వీరంకి హరిబాబు, బొమ్మరెడ్డి రాజారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడో వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్

విశాలాంధ్ర, తెనాలి : పట్టణంలోని 3వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి నేటి వరకు తమ పార్టీ ప్రజలందరికీ అన్ని రంగాల్లో సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా 1వ తేదీన వాలంటీర్లు లబ్దిదారులకు ఫించన్లు అందిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఎంతో నమ్మకంతో మా పార్టీని గెలిపించారని, వాళ్ళ నమ్మకం నిలబెట్టుకున్నామని అన్నారు. కులాలు, మతాలు, రాజకీయ పార్టీలకతీతంగా సేవలందించామని, ప్రజలు ఆలోచించి తమ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ తాడిబోయిన రాధకారమేష్, ఆవుల కోటయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ గౌరవ ఉద్యమాలకు ఆద్యులు పూలే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమ సమాజం కోసం తన జీవితాంతం సామాజిక ఉద్యమాలను కొనసాగించి భారత దేశంలోని పేద వర్గాల వారి ఆత్మగౌరవ ఉద్యమాలకు ఆద్యులుగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ ఐపీఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు అన్నారు. జ్యోతిరావు పూలే 133ద వర్ధంతి సందర్భంగా గుంటూరు రీజనల్ ల్యాబొరేటరీలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్‌బీ ఇన్‌ఛార్జ్ మెడికల్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ శోభారాణి జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లేబొరేటరీ డాక్టర్ సిరాజుద్దీన్ ఖాన్ సీనియర్ ఎనలిస్ట్ జే విజయ కుమారి, జూనియర్ ఎనలిస్ట్ కె జయప్రకాష్, కె జయలక్ష్మి, నాగేశ్వర్ రెడ్డి, భాస్కరరావు, శివకుమార్, కె.వాణి, కెవి కళ్యాణి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వానికి దారితీసేది 'రెటినోపతి': డాక్టర్ కల్పనారెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంధత్వానికి దారి తీసేది రెటినోపతి అని నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.కల్పనారెడ్డి పేర్కొన్నారు. మధుమేహాన్ని నిర్లక్ష్యం చేసిన వారిలో చూపు కోల్పోతున్న వారి సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రపంచ మధుమేహ నిరోధక మాసం సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ భవనంలో 'రెటినోపతి ఉచిత పరీక్ష-వైద్య సలహా శిబిరం' జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కల్పనారెడ్డి మాట్లాడుతూ కంటిలో అతి సున్నితమైన భాగం రెటీనా అని, ఇది 10 పొరలతో నిర్మితమై ఉంటుందన్నారు. దీనిలో అత్యంత సున్నితమైన రక్తనాళాలు విస్తరించి ఉంటాయని, మధుమేహం గల వారిలో రక్తంలో షుగర్ శాతం అధికంగా ఉండటం వలన అందులోనూ హెచ్చు తగ్గులు ఎక్కువగా ఉన్న వారిలో సున్నిత రక్తనాళాలలో అసాధారణ మార్పులు చోటు చేసుకుని రక్త నాళాలు సన్నబడిపోవటం, బలహీన పోవడం, క్రొవ్వు పదార్థాలు పేరుకుపోవడం వంటి కారణాల వల్ల రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుదన్నారు. మధుమేహ బాధితుల్లో రెటీనాలో వచ్చిన ఈ విధమైన మార్పులనే 'డయాబెటిక్ రెటినోపతి'గా పిలుస్తారన్నారు. రెటినోపతిని తొలి దశలోనే గుర్తించితే పెరగకుండా నిరోధించవచ్చునన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి.ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై దృష్టిపెట్టి, ఆహార నియమాలు, వ్యాయామం ద్వారా వ్యాధులను నిరోధించే చైతన్యం ప్రజల్లో తీసుకువచ్చేందుకే తమ సంస్థలు ఈ వైద్య శిబిరాలు, అవగాహన సభలు నిర్వహిస్తున్నయన్నారు. కార్యక్రమానికి ఎస్‌హెచ్‌ఓ మేనేజర్ పి.నిర్మల, రాణి సారథ్యం వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్ పిఆర్‌ఓ సుధాకర్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి వి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ సినీ రచయిత బొల్లిముంతకు ఘననివాళి

విశాలాంధ్ర, తెనాలి : సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించిన మహామనిషి బొల్లిముంత శివరామకృష్ణ అని అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా ఉపాధ్యక్షుడు, పత్రికా సంపాదకులు గోలి సీతారామయ్య జోహార్లర్పించారు. గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయ ప్రాంగణంలో అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యంలో అభ్యుదయ సినీ రచయిత, ప్రముఖ కమ్యూనిస్టు నేత బొల్లిముంత శివరామకృష్ణ 103వ జయంతి సందర్భంగా నిర్వహించిన జానపద కళారూపాల సదస్సును ప్రారంభించి మాట్లాడారు. సభకు సాహితీవేత్త, ప్రొఫెసర్ బి.లలితానంద ప్రసాద్ అధ్యక్షత వహించారు. బొల్లిముంత జీవిత విశేషాలను వివరిస్తూ నిబద్ధత గల అభ్యుదయ సినీరచయిత అన్నారు. సినిమా సంభాషణల, పాటల రచయితగా పాత్రికేయునిగా, నటునిగా, నిబద్ధతను చాటుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. అతి సామాన్యంగా కనిపించే ఆయన నిప్పుల ఉప్పెనను నిండు గుండెలో నిక్షిప్తం చేసుకున్న శాంతి సాగరం అన్నారు. తెలుగు సాహితీలోకంలో ఒక నిశ్శబ్ద విప్లవం అన్నారు. ప్రజాహితమే ఆయన అభిమతం. కమ్యూనిస్టుగా నాడు బాలసంఘాలు, మహిళా సంఘాలు, యువజన, రైతుకూలి సంఘాలను గ్రామాల్లో బలోపేతం చేసిన ఆదర్శ కమ్యూనిస్టుగా పేర్కొన్నారు. లంక భూముల్లో పేదల కోసం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారన్నారు. భూమికోసం భుక్తి కోసం అంటూ సాగిన తెలంగాణా పోరాట అనుభవాలతో 'మృత్యుంజయులు' నవల రాశారని, అది తెలంగాణా ప్రాంతంలో చరిత్ర సృష్టించిందన్నారు. ప్రజా నాట్య మండలి, శాంతి స్నేహ సంఘాలు అరసంలలో ప్రధాన పాత్ర వహించారని వివరించారు. సినీ రచయితగా 50 చిత్రాలకు సంభాషణలు కూర్చారని, ఆయన సినిమా రాష్ట్రపతి, ముఖ్యమంత్రి అవార్డులు పొందాయన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో అభ్యుదయ సాహిత్య రంగంలో సినీ పరిశ్రమలో తనదైన ముద్రను వేసి, తెలుగు వారి గుండెల్లో ధృవతారగా నిలిచారని, ఎంత చెప్పినా ఆయన జీవితం ఇంకా మిగిలివుంటుందన్నారు.

అధ్యక్షత వహించిన బి.లలితానంద ప్రసాద్ మాట్లాడుతూ బొల్లిముంత జయంతితో జానపద కళాసదస్సు నేడు జరుపుకుంటున్నామన్నారు. జానపద కళల గురించి వివరించారు. తోలుబొమ్మలాట, బుర్రకథ, హరికథ, చెంచు భాగవతం, కర్రసాము, గంగిరెద్దుల ఆటలు, డప్పు వాయిద్యాలు, పగటి వేషాలు, జముకుల కథ, ఒగ్గుకథ, పిట్టలదొర, సుగాలి నృత్యం, సాము గరిడీల కళాకారుల వారి కథనాలను వారి మాటల్లో వివరించారు. డప్పు రవి, కోలాటం ప్రసాద్, చెక్కభజన బ్రహ్మారెడ్డి, హరికథ, బుర్రకథల నాగమణిలు మాట్లాడుతూ జానపద కళాకేంద్రం తెనాలిలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ జానపద కళా కేంద్రం స్థాపించుదామని మరోసభ ఏర్పాటు చేస్తామన్నారు. అరసం జిల్లా అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారాఉ, కనపర్తి బెన్‌హర్, పాతూరి సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ శేషిరెడ్డి, ఎ.ఐ.టి.యు.సి.నేత పరుచూరి వెంకటేశ్వరరావు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు, ఆరేటి రామారావు, నీలాంబ్రం, చెక్కభజన దళంలు వారి ప్రదర్శనాంశాలు వివరించారు. కర్రసాము, డప్పుల నృత్యాలను ప్రదర్శించారు. నీలాంబ్రం జానపద గేయాలను ఆలపించారు.

దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా నల్లపాడు తురకపాలెం గ్రామం డోరు నెం.5-101రు, ప్రస్తుతం నివాసం ఉంటున్న గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం గ్రామ కాపురస్తులు **మెట్టు నారాయణమ్మ, W/o మెట్టు సాంబిరెడ్డి** గారికి చెందిన ఒరిజినల్ **దస్తావేజులు ద.నెం.7432/2011రు** పోయినవి. **21-11-2023న** గుంటూరు నుండి ఫిరంగిపురం వైపు బైక్‌పై వెళ్ళుతుండగా ఫిరంగిపురం సత్తెనపల్లి బస్టాండ్ సెంటర్ పరిధిలో దస్తావేజులు పోయినవి. దస్తావేజులు దొరికిన వారు **9550558005, 9059872582** నెంబర్లలో లేదా పై అడ్రస్‌కు సమాచారం అందించగలరు.

Notice

IN THE COURT OF THE V ADDL. DIST. JUDGE : GUNTUR
E.P.No:189/2023 in O.S.No:37/2013
Between:
M/s.Sai Ram Tobacco Co. Rep. by it's Prop. Lalith Kumar .... D.H.R
AND
M/s.Siva Kumar & Co. Rep. by Atul Kumar Singh - Director& Others .... J. D.R.S

To,
JDR No-1: M/s. Siva Kumar & Co. Rep. by Atul Kumar Singh - Director, S/o late Narendra Singh.
JDR No-2: Atul Kumar Singh, S/o late Narendra Singh, Director, S/o late Narendra Singh.
JDR No-3: Rajeev Singh, S/o late Narendra Singh, Director, All are R/o. Mathuru Road, Faridabad, New Delhi, presently residing at Door No. 31-7-604/1, 7/2, Arundelpet, Oppo. Sai Baba Temple, Guntur- 522 002.

పై నెంబరు ఇ.పి లో జె.డి.ఆర్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:22-12-2023 న ఉ. గం.10-30 ని.లకు** పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:**22-12-2023**

K.A.WILSON, డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, 3/11, బ్రాడీపేట, గుంటూరు.

Notice

IN THE COURT OF THE V ADDL. DIST. JUDGE : GUNTUR
E.P.No:188/2023 in O.S.No:405/2013
Between:
M/s. Lakshman Tobacco Co. Rep. by it's Prop. Vishal Gulecha .... D.H.R
AND
M/s.Siva Kumar & Co. Rep. by Atul Kumar Singh - Director& Others .... J. D.R.S

To,
JDR No-1: M/s. Siva Kumar & Co. Rep. by Atul Kumar Singh - Director, S/o late Narendra Singh.
JDR No-2: Atul Kumar Singh, S/o late Narendra Singh, Director, S/o late Narendra Singh.
JDR No-3: Rajeev Singh, S/o late Narendra Singh, Director, All are R/o. Mathuru Road, Faridabad, New Delhi, presently residing at Door No. 31-7-604/1, 7/2, Arundelpet, Oppo. Sai Baba Temple, Guntur- 522 002.

పై నెంబరు ఇ.పి లో జె.డి.ఆర్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:22-12-2023న ఉ. గం.10-30 ని.లకు** పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:**22-12-2023**

K.A.WILSON, డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, 3/11, బ్రాడీపేట, గుంటూరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన గోపి లత, W/o. శ్రీనివాసరావు(లేటు), R/o. బాలాజీ నగర్, 7వ లైన్, పాత గుంటూరు, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా. వారి మామగారు అయిన గోపి రంగయ్య గారు తేది.27.03.1984న కొనుగోలు చేసిన విక్రయ దస్తావేజు నెం. 3075/1984 SRO GUNTUR మరియు ఇతర డాక్యుమెంట్ జిరాక్సులను వారి యొక్క హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టుకొని ది.20.11.2023 వ తేదీన పాత గుంటూరు లోని మని హోటల్ సెంటర్ లో వున్న జిరాక్స్ షాప్ లో జిరాక్స్ తీయించుకొని, జిరాక్స్ మరియు ఒరిజినల్ దస్తావేజును కవరులో పెట్టుకొని పాత గుంటూరు లోని బాలాజీ నగర్‌లో గల వారి ఇంటికి వెళ్లి చూడగా నా క్లయింటు దస్తావేజులు కనిపించలేదు. వెంటనే వచ్చిన దోవలో మరియు జిరోక్సు తీయించిన షాపులో మరియు చుట్టుపక్కల అంతా వెతికిననూ కనిపించలేదు. మార్గ మధ్యమున విచారించినను ఫలితము లేదు. కావున నా క్లయింటుకు సంబంధించిన పై తెలుపబడిన దస్తావేజులు ఎవరికైన దొరికిన ఎడల దయచేసి ఈ దస్తావేజులను ఈ క్రింది చిరునామా కి అప్పగించ గలరు.

కాసు వెంకట రెడ్డి, అడ్వకేట్, డోర్.నెం.6-14-13, 14/3 అరండల్‌పేట, గుంటూరు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

పూలేకు ఎమ్మెల్యే నివాళి..

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సామాజిక తత్వవేత్త, సామాజిక దార్శికులు మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని హామీలు నెరవేర్చిన జగన్

విశాలాంధ్ర-రెంటచింతల : గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా మెయిన్ సెంటర్‌లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 2014 మానిఫెస్టోలో ఇచ్చిన హామీలలో చంద్రబాబు ఎంతమేరకు అమలపరిచాడో 2019 మానిఫెస్టోలో ఇచ్చిన హామీలలో జగనన్న ఎంతమేరకు అమలపరిచాడో సరిచూసుకోవాలన్నారు. అనంతరం వలంటీర్లకు జగనన్న కిట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ దాసరి చౌడేశ్వరీ, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతరామిరెడ్డి, పేర్ల ముత్తయ్య, కొమ్మారెడ్డి మర్రెడ్డి, ఏరువ ప్రతాప్ రెడ్డి, పూజల రామయ్య, ఆదూరి ఇన్నారెడ్డి, అల్లం ప్రతాప్ రెడ్డి, తుమ్మ ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-గురజాల : పట్టణంలోని పాత పాటమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు, వృద్ధులకు, అనాధలకు, యాచకులకు స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రెంటాల నాగేశ్వరరావు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. భక్తులకి, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు బండి రవి, చింతపల్లి కొండలు తదితరులు పాల్గొన్నారు.

పుల్లగూర సుధీర్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పట్టణానికి చెందిన పుల్లగూర సుధీర్‌కు ఆచార్య నాగార్జున యునివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ రోబోస్ట్ డేటా మైనింగ్ అప్రోచెస్ ఫర్ మిషన్ లెర్నింగ్ ఇన్ యడ్‌వర్సియల్ సెట్టింగ్స్ అనే అంశంపై డాక్టర్ ఎస్వీ ఎన్ శ్రీనివాసు పర్యవేక్షణలో పరిశోధన గ్రంథం సమర్పించారు. ప్రస్తుతం సుధీర్ కళ్లం హరనాధరెడ్డి ఇన్సిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫేసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు పుల్లగూర రాజా మాస్టారు, శాంతకుమారి ఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడం విశేషం. ఈ సందర్భంగా సుధీర్‌కు పలువురు విద్యావేత్తలు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక 15వ వార్డు ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు పరీక్ష అట్టలు, నోటు పుస్తకాలు, పెన్నులు, తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వివిధ రకాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అప్పరాజు రామలింగేశ్వరరావు, వైవి సుబ్బయ్య శర్మ, పి.నారాయణ రావు, బి.పి.ఎస్. సుందర రావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశా జ్యోతి పూలే

విశాలాంధ్ర-వినుకొండ: బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి.వి. మాట్లాడుతూ జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహాత్ముడని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజలకు కూడా రాజ్యాంగ ఫలాలు అందాలని శ్రమించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు బత్తుల గోవిందరాజులు, గురవయ్య మాస్టారు, బత్తుల బాలరాజు, పి.వి.సురేష్ బాబు, గడిపూడి విశ్వనాథం, గద్దె వీర మస్తాన్రావు, సుంకర శ్రీనివాసరావు, గోరంట్ల హనుమంతరావు, బొట్ల అంజయ్య, రోడ్డ వీరాంజనేయరెడ్డి పువ్వాడ కృష్ణ,టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : కార్తీక మాసం సందర్భంగా కుమ్మర శాలివాహన మల్లమాంబా ట్రస్ట్ అధ్యక్షుడు స్టీల్ అంజి, దివంగత నిడమానూరు సాంబశివరావు, మాజీ నియోజకవర్గ బీసీ అధ్యక్షులు కుమారుడు నిడమానూరు వెంకట్ ఆధ్వర్యంలో బాపూజీ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుమ్మర శాలివాహన అధ్యక్షులు, కొమరవెల్లిపాడు సొసైటీ ప్రెసిడెంట్ కొండవీటి ఆంజనేయులు ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనం, పండ్లు అందజేశారు.

సరికొత్త వ్యవస్థల సృష్టికర్త జగన్

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల లాంటి సరికొత్త వ్యవస్థలతో జగన్ అందిస్తున్న సుపరిపాలనతో మీ కుటుంబానికి మేలు జరిగితేనే ఆశీర్వదించండి అని గుంటూరు మిర్చి యార్డ్ ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం బట్లూరు గ్రామ సచివాలయం పరిధిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి) కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా సచివాలయం పరిధిలో ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. గత నాలుగున్నరేళ్లలో ప్రత్యక్ష, పరోక్ష, అభివృద్ధి పనులకు గాను మొత్తం రూ.17 కోట్ల లబ్ధి జరిగిందని వివరించారు. వైసీపీ జెండాను పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రావిపాటి పురుషోత్తం, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ్ భాస్కర్ రెడ్డి, చిలక జైపాల్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే టీడీపీ ఓట్ల తొలగింపు: జీవీ

విశాలాంధ్ర-శావల్యాపురం : జగన్‌మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని అందుకే ఐప్యాక్ సంస్థ చెప్పిన విధంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని, అలాగే అధికారులు వైసీపీకి తొత్తులుగా మారారని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ల తొలగింపులు, చేర్పుల విషయంలో తహశీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం జీవీ మాట్లాడుతూ వలంటీర్ల ద్వారా సమగ్ర సమాచారం సేకరించి అధికారుల అండదండలతో దొంగ ఓట్లను చేర్చడం, తీసివేయడం వంటి కార్యకలాపాలు చేస్తున్నారని విమర్శించారు. కరువుతో గ్రామాలలో ఉపాధి దొరక్క వలస వెళ్లిన వారి ఓట్లను ఫారం-7 పెట్టి తీసివేస్తున్నారని మండిపడ్డారు. పాపసాని సుబ్బారావు అనే వ్యక్తి పెన్షన్ తీసుకుంటున్నా కూడా ఆయన ఓటును తొలగించారని, అయినా మరల ఫారం-6కు మూడు సార్లు దరఖాస్తు చేసిన ఓటు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. గుంటుపాలెం గ్రామంలో 32 ఓట్లకు ఫారం-7 పెడితే మూడు నెలలు గడుస్తున్న ఇంతవరకు చర్యలు తీసుకోలేదని అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గుంటుపాలెం గ్రామంలో పోలింగ్ కేంద్రం బాగున్నా అధికార నాయకుల ఒత్తిడి మేరకు పోలింగ్ కేంద్రం మార్చడం సరికాదన్నారు. పోలింగే కేంద్రానికి తలుపులు, కిటికీలు, మరుగుదొడ్లు లేవని తెలిపిన అధికారులు అదే భవనంలో అంగన్‌వాడీ కేంద్రం ఏవిధంగా నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. తహశీల్దార్, బీఎల్వోలు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు సాంబశివరావు, గడిపూడి విశ్వనాథం, యారమాసు కోటేశ్వరరావు, గద్దె వీర మస్తాన్‌రావు, గోరంట్ల హనుమంతరావు, దొడ్డ ఏడుకొండలు, చింతా గంగయ్య, గోనుగుంట ధనుంజయ రావు, పాలడుగు సత్యనారాయణ, చెరుకూరి వెంకటేశ్వర్లు, మందలపు వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిన ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు

విశాలాంధ్ర-చిలకలూ రిపేట : బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులు కాలరాస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని, ఉద్యమకారులపై అక్రమ కేసులు బనాయిస్తోందని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ తెలిపారు. విజయవాడలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మహాధర్నాలో రెండో రోజు పాల్గొనేందుకు ఆమె ఆధ్వర్యంలో ఏఐటీయూసీ, అనుబంధ సంఘాల నాయకులు తరలివెళ్లారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ నల్లచట్టాలు రద్దు కోసం ఉద్యమించి... రైతులు మోదీ మెడలు వంచారని గుర్తుచేశారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ చేతుల్లో పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం పూసుకుంటుందని, ఎప్పటినుంచో రైతు సంఘాలు అన్ని పంటలకు కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని కోరుతున్నప్పటికీ స్పందించకపోవడం అన్యాయమని అన్నారు. కార్మిక, కర్షకులు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ డిమాండ్లు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసా సాంబయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కె.చెంచయ్య, సివిల్ సప్లైస్ యూనియన్ అధ్యక్షుడు కంబంపాటి శరబయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షుడు తూబాటి సుభాని మేస్త్రి, కౌలు రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చౌటుపల్లి నాగేశ్వరరావు, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-వినుకొండ: మండల ఆఫీస్ పక్కన ఉన్న అంగనవాడి కేంద్రం నందు సమావేశం జరిగింది. అంగన్వాడీ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ అంగనవాడి వర్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి ఎం.శారమ్మ పాల్గొని మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి సుప్రీంకోర్టు మార్గదర్శకమైన ప్రభుత్వం అనుసరించకపోతే డిసెంబర్ 8 నుండి సమ్మెకు సిద్ధమవుతామని తెలిపారు. ఎలక్షన్ కంటే ముందు ఇచ్చిన హామీని అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాల పెంచాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటిని మన రాష్ట్రంలో అమలు చేయాలి. రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్ లన్నిటిని మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. అంతవరకు మెయిన్ టీచర్లకు ఇచ్చే అంత వేతనం ఇవ్వాలి మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ ను 5 లక్షలకు పెంచాలి ఆఖరి వేతనంలో 30% పెన్షన్ గా ఇవ్వాలి. హెల్పర్లు ప్రమోషన్ నిబంధనలు రూపొందించాలి రాజకీయ జోక్యం అరికట్టాలి ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలుకి పెంచాలి. సర్వీసులో ఉండి చనిపోయిన అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి బీమా అమలు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరి రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి వేతనంతో కూడిన మెడికల్ సౌకర్యం కల్పించాలి. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దలు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలి. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి ఎఫ్. ఆర్.సి రద్దు చేయాలి. మూడు యాప్ లను రద్దుచేసి రద్దుచేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చేయాలని సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బలహీనవర్గాల ఆశాజ్యోతి పూలే

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు పార్టీ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జ్యోతి రావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మక్కెన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక తత్వవేత్త నవయుగ వైతాళికుడు అలానే సంఘసంస్కర్త మహిళల చదువులు కోసం ఎనలేని కృషి చేసిన మహాత్ముడు పూలే అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు గంటా కాలేష, మార్కెట్ నన్నేసా, పారేళ్ళ రమేష్, కోటయ్య, వాసు, మస్తాన్ నాయక్, రెడ్డి వెంకట రత్నం, గుడివాడ గురునాధం, జెట్టి తిరుపతి రావు,గాలి నాగేశ్వరరావు, ఎలిశెట్టి నరసింహ రావు.. తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

ఆసిరయ్య మృతి కళారంగానికి తీరని లోటు

విశాలాంధ్ర-అమరావతి: కంచి కామకోటి సింహాచలం దేవస్థానంతో పాటు రాష్ట్రంలో ప్రముఖ దేవస్థానాలలో అదేవిధంగా దూరదర్శన్ ఆల్ ఇండియా రేడియోలో డోలు నైపుణ్యతను ప్రదర్శించినటువంటి ఆసిరయ్య అనారోగ్యంతో మృతి చెందడం కళా రంగానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ అన్నారు. ఎందరో ఆదరణ లేని చిన్నారులను ఆదరించి తన డోలు ద్వారా విద్యను నేర్పించి ఎందరికో జీవన ఉపాధి కల్పించిన కళాకారుడు మృతి జీర్ణించుకోలేనిదని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.

బలహీనవర్గాల అభ్యున్నతికి పూలే కృషి

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి, సామాజిక సాధికారత కోసం విశేషంగా కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూలే స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసిందని, రాజకీయ ప్రాముఖ్యతను కల్పించిందన్నారు. బడుగుల ప్రభుత్వంగా నిలిచిందన్నారు. అనంతరం తాలూకా సెంటర్‌లో ఉన్న పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు, కలాం చేయూత కార్యక్రమం బాధ్యులు వెలుగురి శరత్ ఆధ్వర్యంలో కె.కోటేశ్వరికి నాలుగు చక్రాల తోపుడు బండిని అందించారు. ఈ కార్యక్రమంలో చల్లంచర్ల సాంబశివరావు, పక్కాల సూరిబాబు, సహారా మౌలాలి, షేక్ నాగూర్ మీరాన్ పాల్గొన్నారు.

తిరునాళ్ళ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దుర్గి: ధర్మవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీహరిహర బాలనాగేంద్రస్వామి 33వ వార్షిక మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు మంగళవారం ధర్మ వరం విచ్చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంగారపు వెంకటరెడ్డి, షేక్ రహం తుల్లా, కొత్త వెంకటేశ్వర్లు, జానికీ రామ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-దుర్గి : ముటుకూరు కాలనీలో మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని చర్మకారుల సంఘం నాయకులు పులిమెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ అణగారిన జాతులకు ఊరికి దూరంగా విసిరివేయబడిన అంటరానివాళ్ళకు విద్యను అందించాలని, తన భార్య అయిన సావిత్రిబాయికి చిన్న తనములోనే విద్యను నేర్పి 52 స్కూల్స్ స్థాపించి మహిళలకు విద్యనందించి ఈ భారతదేశానికే మొట్టమొదిటి మహిళా ఉపాధ్యాయురాలుగా అందించిన గొప్ప మహానుభావుడు జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను కొనియాడుతూ అయిన ఆశయం విద్యలేక వివేకంలేదు వివేకంలేక నీతిలేదు నీతిలేక పురోగతిలేదు అందుకే నా జాతిప్రజలు అధోగతి పాలైపోతున్నారని ఈ దేశానికి విద్యనందించటం జరిగింది. ఆయన అందించిన విద్య ద్వార వివిద హోదాలో ఉన్నారంటే ఆమహానుభావుని త్యాగమేనని కొనియాడాడు. మహాత్మునికి నివాళ్ళులు అర్పించివారు. ఈ కార్యక్రమంలో మాచర్ల దేవదానం, మాచర్ల లూకయ్య, పులిమెల దానం, మాచర్ల ఆంద్రయ్య, మాణిక్యం మాచర్ల సమాధానం, పులిమెల, మార్తమ్మ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణలో వాయిదాల పర్వం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వాయిదాల పర్వం కొనసాగుతుందని ఏపీ గిరిజన సంఘ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్లో ఉన్న సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో గల స్వరాజ్ మైదానంలో స్మృతి వనం రూ.400 కోట్ల ఖర్చుతో 125 అడుగుల ఎత్తుకుల విగ్రహాన్ని నిర్మింప చేస్తున్నామని సీఎం జగన్మోహన్ రెడ్డి, వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ దానికే పరిమిత అవుతున్నారని అన్నారు. మొదట అంబేద్కర్ జయంతి, తర్వాత నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం అన్నారు. ప్రస్తుతం 2024 జనవరి 24న ప్రారంభింప చేస్తామని అంటున్నారు. తెలంగాణలో ఇదే తరహాలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించి అన్ని రకాల కార్యక్రమాలు చేస్తా ఉంటే ఇంకా పనులు పూర్తికాలేదని పాత ధోరణి విధంగా మాట్లాడుతున్నారు అన్నారు. ఈసారైనా చెప్పిన సమయానికి పూర్తి అవుతుందో లేదో అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు బి.చిన్ననాయక్, అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, నాయకులు కుంభ అద్దయ్య, పాలపర్తి స్వామి సురేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-దుర్గి : భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, ఉద్యమ నేత సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని పల్నాడు జిల్లా దళిత బహుజన ఫ్రంట్ జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూధనరావు అన్నారు. 133వ వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానివారి కోసం, సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజల కోసం, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అయన ఆలోచన లను ఆచరించడమే మనమిచ్చే ఘన నివాళి అన్నారు.

కొనసాగుతున్న అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టాలని తమ అభిమాన నాయకుడు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాలను నిర్విఘ్నంగా తనయుడు యువ నేత డాక్టర్ కోడెల శివరామ్ కొనసాగిస్తున్నారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్, ఇస్కాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా జరుగుతున్న అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలో ఎన్టీఆర్ భవన్ వద్ద నిరుపేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు పార్టీ తెలుగు యువత కార్యకర్తలు. గ్రామంలోని నిరుపేదలు, రైతుకూలీలు, వృద్ధులకు, అన్నదానం ఏర్పాటు చేశారు. తండ్రిలానే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న యువనేత డాక్టర్ కోడెల శివరామ్ చేస్తున్న సేవలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రెంటచింతల: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు కృషిచేయాలని స్థానిక ఎంపీపీ చౌడేశ్వరి కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. సోమవారం నుండి డిసెంబరు 18 వరకు క్రీడాకారులు ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకోవాలని, విజేతలకు ప్రోత్సాహకాలు అందజేస్తారని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో మహాలక్ష్మి, ఈఓఆర్డీ కోటేశ్వరరావు, నరేంద్రరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఆధునిక భారత వైతాళికుడు పూలే

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : సమాజంలో దాగివున్న మూఢ నమ్మకాలు, అసమానతలను పారద్రోలిన ఆధునిక భారత వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కులం గోడలను ఛిద్రం చేసి బడుగు, బలహీన, బహుజన వర్గాల అభ్యున్నతి, సమానత్వ సాధనకై తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని ఆయన కొనియాడారు. అనంతరం పూలే విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాతంగి సుధాకర్ రావు, మహంకాళి వెంకట్రావ్, లిఖిత, వర్ల వెంకటేశ్వర్లు, నందిగం గురవయ్య, చిట్టిబాబు, సంబూరి ఏడుకొండలు, కొరబండి రాబర్ట్, మాలపాటి దేవరాజ్, జడ కమల్ కుమార్, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లపై చర్చకు సిద్ధమా...

విశాలాంధ్ర-శావల్యాపురం: బోగస్ ఓట్లపై చర్చించేందుకు సిద్ధమని ఈపూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో చుండూరి మాట్లాడుతూ కారుమంచి గ్రామంలో చనిపోయిన వ్యక్తి వచ్చి ఓటు తీసేయండి అని ఎలా దరఖాస్తు చేస్తాడని, చనిపోయిన వ్యక్తుల ఓటర్ ఐడిలతో నూతన ఓటు దరఖాస్తులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల కమిషన్, సిబ్బంది గుడ్డిగా ఉందనుకున్నారా అని ప్రశ్నించారు. వినుకొండ నియోజకవర్గంలో తెదేపా హయాంలోనే 20వేల బోగస్ ఓట్లను చేర్చారని వాటిని తొలగించమని మేము కూడా పోరాటం చేస్తున్నామన్నారు. చనిపోయిన వారి ఓట్లు, పెళ్లయిపోయి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా వారి ఓట్లను కూడా తొలగించపోగా అల్లుళ్లను సైతం ఓటరుగా నమోదు చేసిన ఘనత మీకే దక్కుతుందన్నారు. అందరూ మూకుమ్మడిగా వచ్చి అధికారులను బెదిరించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. వన్ నేషన్ వన్ వోట్ అనే నిదానం నినాదంతో ఉన్నామని ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా జరగాలని మేము కూడా కోరుకుంటున్నామన్నారు. దీనిపై ఎంత దూరమైన వెళ్లేందుకు మేము కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఎంపిపి ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఓడిపోతామనే ఆవేదనతో మాట్లాడుతున్నట్లుగా కనిపిస్తున్నది, తప్ప వేరేది ఏమీ లేదన్నారు. వేల్పూరులో 200 పై చిలుకు డబల్ ఎంట్రీ ఓట్లు ఉన్నాయని, కారుమంచిలో 230 ఓట్లు డబల్ ఎంట్రీ లు ఉన్నాయని తగిన ఆధారాలు సమర్పించి ఒక ఓటు తీసేయమని కోరుతున్నాం తప్ప వేరేదేమీ లేదన్నారు.

డాక్టర్లపై దాడులు అరికట్టండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ప్రాణాలను పణంగా పెట్టి రోగుల ప్రాణాలను కాపాడే డాక్టర్‌లపై దాడులు చేయటం సహేతుకం కాదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సత్తెనపల్లి అధ్యక్షులు డాక్టర్ గుండ్లాపల్లి శ్రీధర్ తెలిపారు. మంగళవారం ఐఎంఏ తరుపున అనన్య వైద్యశాల డ్యూటీ డాక్టర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగికి డ్యూటీ డాక్టర్ ప్రథమ చికిత్స చేశారన్నారు. డాక్టర్ రోగి ప్రాణాలను కాపాడటం కోసం శత విధాల ప్రయత్నం చేస్తారన్నారు. విధులు నిర్వహిస్తున్న డాక్టర్‌పై విచక్షణ రహితంగా దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ఐఎంఏ తరుపున ప్రైవేట్ వైద్యశాలల డాక్టర్‌లు, సిబ్బందితో పాటు పట్టణంలోని ల్యాబ్‌ల ప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వైద్యులు జెట్టి శ్రీనివాసరావు, గజ్జల నాగభూషణ రెడ్డి, నాగ రాజా రెడ్డి, సుధాకర రావు, రామకృష్ణ, షకీలా శ్రీధర్, అరుణకుమారి, ఫణి, ప్రశాంతి, శారదా రెడ్డి, ల్యాబ్ ప్రతినిధులు శేషగిరిరావు, ఫణి, వీరాంజనేయ స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు జ్యోతి బా పూలే సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్‌లో బీసీ సంఘ నాయకుడు కంటూ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు గోవిందు, కుమ్మరి దస్తగిరి, గుంజి విజయకుమార్, పులహరి బానోజీ, విప్పర్ల కొండలు, పిక్కలి రత్తయ్య, మల్ల వెంకటేశ్వర్లు, గొట్టం వెంకటేష్, ఒంటిపులి అరుణ్, పిక్కిలి శివ, చావల వెంకటేశ్వర్లు, షేక్ చిన్న షరీఫ్, చామర్తి చిన్న, షేక్ సైదా టైలర్, అనంత ప్రహ్లాద, గొల్లపల్లి శ్రీనివాసరావు, ఏలూరి శివాచారి, చింతపల్లి లాజర్, పల్లపు అంకమ్మరావు, మందలపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకటలక్ష్మీ ఆదేశాల మేరకు స్థానిక 23వ వార్డులోని ఎంపీపీ స్కూల్‌లో బాలల పరిరక్షణపై సదస్సు నిర్వహించారు. సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాస రావు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, బాలల శ్రేయస్సు ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాలలను యుక్త వయస్సు వచ్చే వరకు వారిని చదివించాలని తెలిపారు. పాఠశాల వయసు పిల్లలను విధిగా స్కూల్‌కి పంపాలని తల్లిదండ్రులను కోరారు. చిన్న పిల్లల చేత పనులు చేయించటం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, ఇంచార్జీ యస్.డి.ఖాన్, మహిళా పోలీసు యస్.డి. షాహిదా, పారా లీగల్ వలంటీర్లు షేక్ సుభాని, షేక్ ముబారక్, కార్మిక శాఖ సిబ్బంది శ్రీనివాస రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదవర్గాల అభ్యున్నతికి పూలే కృషి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పేదవర్గాల అభ్యున్నతికి పూలే నిరంతరం కృషి చేశారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురాం నగర్ కాలనీలో క్యాంప్ కార్యాలయం వద్ద గల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రజా వేదిక కార్యాలయంలో శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. పెదకూరపాడు మండలం పరిధిలోని బలుసుపాడుకు చెందిన చింతా మేరికి రూ.60 వేలు, కాశిపాడుకు చెందిన దుంపల హనుమాయమ్మకు రూ.12 వేలు, అచ్చంపేటకు చెందిన దాసరి మల్లిఖార్జునరావుకు రూ.35 వేలు, బెల్లంకొండ మండలం పాపాయపాలెంకు చెందిన మర్రి రమాదేవికి రూ.1.30 లక్షల చెక్కులు అందజేశారు. వీరితో పాటు అచ్చంపేట మండలం కస్తల గ్రామానికి చెందిన బందారు లక్ష్మీ అక్షయకు చెవిటి మిషన్ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి లోన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.3 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బలుసుపాడు మాజీ సర్పంచ్ బచ్చు హనుమంతరావు, శివయ్యా, మలేల కోటేశ్వరరావు, మధుబాబు, ఎం.సుధాకర్, చిలకా చంద్రయ్య, వెంకటేశ్వర రెడ్డి, ఎస్‌కే గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలతో ముందుకు సాగుదాం

విశాలాంధ్ర-మాచర్ల : సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి పట్టణంలోని పలు ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్వీజేపీపీఎన్ జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు, డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, ఓబీసీ మహిళా మండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు గంజర్ల లక్ష్మి, దళిత బహుజన భీమ్‌సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, బీసీ సంఘం నియోజకవర్గ మహిళ అధ్యక్షులు కొరదల జ్యోతి గ్రంథాలయం సెంటర్లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పూలే ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని, సామాజిక అసమానతలపై సమాజంలోని అంటరానితనం కుల నిర్మూలనను నిర్మూలించుటలో జీవితాంతం పోరాటం చేసిన వ్యక్తి, అణగారిన కులాల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం బడుగు బలహీన వర్గాల, మహిళల విద్యాభివృద్ధికి పాటుపడడమే కాకుండా, సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను రూపుమాపటానికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే గారు అని అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తి ఆశయాలతో నేటి తరం ముందుకు నడవాలని వారు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ క్రా చిన రంగయ్య, కడియం అన్నారావు, పుట్టా నాగేశ్వరరావు, రామయ్య, శ్రీరాములు, భవాని, రమణ, విజయ, ముత్తయ్య, జక్రయ్య, వెంకటాచారి, వనపర్తి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

అరాచకాల నుంచి బాలికలను రక్షించండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో బాలల హక్కుల గురించి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీబీఏ రిసోర్స్ పర్సన్ తిరుపతిరావు పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు మహిళా పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు స్వేచ్ఛగా జీవించే హక్కు విద్యార్థులకు చదువుకునే హక్కు రక్షణ పొందే హక్కు ఉన్నాయని ఆయన అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కంకణం పట్టుకుని పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ ప్రతినిధి విన్నరసి పవన్ బాబురావు, అంగన్వాడి సూపర్‌వైజర్ మున్ని, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో నాణ్యత పాటించాలి

విశాలాంధ్ర-పర్చూరు: విద్యుత్ సరఫరాలో నాణ్యత పాటించాలని విద్యుత్ ఈఈ జాన్ సామ్యూల్ తెలిపారు. విద్యుత్ కార్యాలయంలో మంగళవారం విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై దృష్టి సారించామని, రానున్న ఆరు నెలలలో పరివర్తనాలు మార్చటం, విద్యుత్ తీగలు మార్చటం జరుగుతుందని తెలిపారు. ఏఈలు భర్తీ త్వరలో జరుగుతుందని, రెగ్యులర్ బకాయిలు రూ.13.96 కోట్లు ఉన్నాయని, ప్రవేటు బకాయిలు రూ.1.45 కోట్లు ఉన్నాయని, బకాయిలు వసూలుపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఏడీఈ రమేష్‌బాబు, ఏఏఓ రమేష్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

పాఠశాల సదుపాయాల కల్పనకు సహకారం

విశాలాంధ్ర-పర్చూరు: రోటరీ ఆధ్వర్యంలో మండలం లోని బోడవాడ మందగుంట ఎంపిపి స్కూల్ మౌలిక సదుపాయాల కల్పనకు రూ.50 వేలను సపోర్టు నిధుల నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీహెచ్ ప్రసాద్‌కు అందిం చారు. రోటరీ సభ్యులు ఆకుల వెంకటేశ్వరరావు, కోడూరి సుబ్ర హ్మణ్యాచారి ప్రతిపాదనతో పాఠశాలలో పైప్‌లైన్, వాటర్ ట్యాంక్, మోటారు ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించామని రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు తెలిపారు. రోటరీ ప్రతినిధులకు హెచ్‌ఎం ప్రసాద్ ధన్యవాదములు తెలిపారు. కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సపోర్ట్ అధ్యక్షులు పోలిశెట్టి చంద్రశేఖరరావు, సభ్యులు గడ్డిపాటి శ్రీనివాసరావు, కోమటి ఆంజనేయులు, టీచర్ గారపాటి పద్మలత, సిబ్బంది అడ్డగడ శివరామకృష్ణ ఉన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

విశాలాంధ్ర - చీరాల రూరల్ : దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన బీ.సీ ఉద్యమ నేత,సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి ఎం.ం కొండయ్య ఆదేశాలతో పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే అన్నారు. యనమల యానాదిరావు,మస్తాన్ రావు,కౌతరపు జనార్ధన్ రావు,గజవల్లి శ్రీనివాసరావు,అవ్వారు సాంబయ్య, నాసిక వీరభద్రయ్య,తేలప్రోలు నాగేశ్వరరావు,నరాల తిరుపతి రాయుడు, దగ్గుబాటి వెంకటరావు, రాజేశ్వరి,శ్రీనివాసరావు,రామారావు,పోసా హరి బాబు, రావూరి శేషగిరి, మస్తాన్, కోంద్రు రత్నబాబు, దుడ్డు శామ్యూల్ పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనంలో రోటరీ క్లబ్ సభ్యులు,ప్రముఖ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ గుంటూరులో ఎల్.ఎల్.బీ నాల్గవ సంవత్సరం చదువుతున్న వేటపాలెం నివాసిని కంచర్ల ద్వారక అనే పేద విద్యార్థినికి ఫీజు చెల్లింపు నిమిత్తం రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా హేమంత్ కుమార్ మాట్లాడుతూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. మామిడాల శ్రీనివాసరావు,చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకట సురేష్, జి.వై.ప్రసాద్, యస్.వి.స్వామి, యం.వి.రామారావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

అస్పృశ్యతకు వ్యతిరేకంగా పోరాడిన పూలే

విశాలాంధ్ర - చీరాల : అంటరానితనం అస్పృశ్యతలకు వ్యతిరేకంగా పోరాడి,అణచివేయబడ్డ వర్గాలకు చదువు చెప్పిం చిన మహాత్ముడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి గొర్రెపాటి రవి అన్నారు.పూలే వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి సంజీవరావు,షేక్ బాజి షరీఫ్, కుంచాల పుల్లయ్య,వంశీ, కలామ్,ఘోర,పోతురాజు,అబ్దుల్ భాష,కాటి మార్క్ పాల్గొన్నారు.

వేధింపులతో యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర - వేటపాలెం : శ్రీరామ్ చిట్స్ కంపెనీ వేధింపుల కారణంతోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడంటూకుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు . పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ ఎదురు గాలి బిల్డింగ్ ప్రక్కన వైకుంఠ ప్రాంతంలో మంగళవారం చోటుచేసుకుంది స్థానికుల కథనం ప్రకారం గాదె వంశీకృష్ణ (22) చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. అప్పటినుండి పందిళ్ళపల్లి అమ్మమ్మ, మేనమామ ఇంటి వద్ద ఉంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో ఫైనాన్స్ తీసుకొని కారు కొనుగోలు చేశాడు. వరుసగా నాలుగు నెలలు ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక పోవడంతో కంపెనీ సిబ్బంది వేధింపులు ఎక్కువయ్యాని పెండింగు నెల కిస్తీ కూడా కట్టాలని సిబ్బంది ఒత్తిడి పెంచటంతో మృతుడు వంశీకృష్ణ మనస్థాపం చెంది తెల్లవారుజామున ఫ్యాన్‌కి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఎస్సై జి సురేష్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

సాంఘీక దురాచారాలపై పూలే పోరాటం : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : సాంఘీక దురాచారాలు, అస మానతలపై మహాత్మా జ్యోతిరావుపూలే ఎనలేని పోరా టాలు చేశారని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా అన్నారు. ఆయన 133వ వర్ధంతి కార్యక్రమం బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. కలెక్టరు పి.రంజిత్ బాషా, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి స్థానిక ఆర్.టి.సి డిపో ఎదురుగా వున్న పూలే విగ్రహానికి పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని తెలిపారు. పేదల అభ్యు న్నతికి మనమంతా కలిసి కృషిచేయాలన్నారు. సత్యసమా జాన్ని స్థాపించడం కొరకు పూలే చేసిన కృషి అభినంద నీయమన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా బాలికలకు విద్య అందించిన మహనీయులుగా ఆయన కొనియా డారు. అంబేద్కర్, పూలే వంటి నాయకుల స్ఫూర్తితో ప్రతిఒక్కరూ సమాజహితం కోరుతూ ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజలందరికీ సమాన అవకాశాలు రావాలని చైతన్య ఉద్యమం చేసిన మహనీయులు పూలే అని తెలిపారు. ఆయన నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, సమాజహితం కోరుతూ జీవనాన్ని కొనసాగించారన్నారు. బి.సిల అభ్యున్నతి కొరకు పూలే చేసిన పోరాటాలు అభినందనీయమన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి బద్ధులై, పూలే ఆలోచనలతో పాలిస్తున్నారని కితాబిచ్చారు. గుర్తింపు లేని సామాజిక వర్గాలు ఉన్నతంగా ఎదగడానికి సీఎం ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారని వివరించారు. రాష్ట్రప్రభుత్వానికి బి.సిలు వెన్నుముకలాంటి వారన్నారు. సతీసహగమనాన్ని వ్యతిరేకించి ప్రజలను చైతన్యపరస్తూ మహిళలకు విద్య అందించాలని పోరాడిన గొప్ప వ్యక్తులలో పూలే నిలిచారన్నారు. అదే మార్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బాలికల విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి బి.అర్జున్‌రావు, పర్యవేక్షకులు రమేష్, బి.సి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రబీకి సాగునీరు అందించలేం..

విశాలాంధ్ర - బాపట్ల : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రబీ సీజన్‌కు సాగునీరు అందించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. నీటి పారుదల సలహా మండలి జిల్లాస్థాయి సమావేశం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆలస్యంగా వేసిన ఖరీఫ్ వరి పంటలను రైతులు కాపాడుకోవడానికి మాత్రమే పశ్చిమ కృష్ణా డెల్టా పరిధిలోని భూములకు డిసెంబర్ 15వ తేదీ వరకు నీరు అందిస్తామని చెప్పారు. చీరాల సబ్ డివిజన్ పరిధిలోని కారంచేడు, చీరాల, చిన్నగంజాం, వేటపాలెం మండలాలకు మాత్రమే వారాబందీ విధానంలో సాగునీరు విడుదల చేస్తామన్నారు. గడ్డు పరిస్థితుల్లోనూ రైతులకు మేలు చేసేలా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆహారధాన్యాలు ఉత్పత్తి చేస్తున్న రైతులను ఎవరూ విస్మరించరాదన్నారు. వారికి మేలు, సహాయం చేస్తే మనకు మనమే మేలు చేసుకున్నట్లు అవుతుందన్నారు. ఇదే క్రమంలో పంటలను కాపాడుకునే రైతుల కొరకు బాపట్ల శాసనసభ్యులు ప్రత్యేకంగా పెద్ద మోటర్లు ఏర్పాటు చేశారని తెలిపారు. పంటల దిగుబడి సమయంలో సాగు నీరు రైతులకు అందించి ఎంతో మేలు చేశారని ప్రత్యేకంగా అభినందించారు. నీరు ఇచ్చే పరిస్థితి లేకపోవటంతో తాత్కాలికంగా వరి పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించామన్నారు. నాగార్జున సాగర్, పశ్చిమ కృష్ణా డెల్టా పరిధిలోని ఆయకట్టు భూములలో ప్రత్యామ్నాయ పంటల కింద పొగాకు, మినుము, పెసలు పంటలు వేసుకోవాలన్నారు. బావులు, బోర్ల సౌకర్యం ఉంటే వాటి కింద మొక్కజొన్న, జొన్న పంటలు వేసుకోవచ్చన్నారు. బోర్లు, బావుల సౌకర్యం లేని భూములలో మినుము పెసర వేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. పశ్చిమ కృష్ణా డెల్టా 17 మండలాలలో 3,79,997 ఎకరాలు ఆయకట్టు భూములు సాగులో ఉన్నాయని తెలిపారు. అలాగే నాగార్జునసాగర్ కెనాల్ కింద 11 మండలాలలో 1,69,246 ఎకరాలు సాగవుతున్నాయని వివరించారు. 40 మైనర్ ఇరిగేషన్ కింద 8,381.83 ఎకరాల భూమి సాగుతున్నాయని, 19 మండలాలలో 93 ఎత్తిపోతల పథకాల కింద 1,13,332 ఎకరాల భూమి ఉందన్నారు. 35 మేజర్ కాల్వలు, మరో 49 మైనర్ కాలువలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులతో జల వనరులు తగ్గాయన్నారు. తాగునీటి అవసరాల కొరకు జనవరి, మార్చి నెలలో నీరు విడుదల కానుందని, వాటితో నూరు శాతం తాగునీటి చెరువులన్నిటిని అధికారులు నింపాలని కలెక్టర్ చెప్పారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో రైతులకు నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చెప్పారు. నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఈ మురళీకృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పూలే జీవితం యువతకు ఆదర్శం

విశాలాంధ్ర - చీరాల : పూలే జీవితం నేటి యువతకు ఆదర్శమని యువకులు పూలే ఆశయాలను కొనసాగించి రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం అన్నారు.మంగళవారం ప్రజావేదిక కార్యాలయంలో మహాత్మా పూలే133వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసురత్నం,ఐక్య క్రిస్టియన్ జెఏసి జిల్లా అధ్యక్షులు రెవరెండ్ గుమ్మడి రత్నప్రకాష్‌లు మాట్లాడుతూ మహనీయుల జీవితాలు ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలన్నారు.దేశంలో మెజారిటీ సబ్బులకు నేటికి రాజ్యాధికారం దక్కలేదని,యువకులు రాజ్యాధికారం సాధించేందుకు ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహనీయుల జయంతి వర్ధంతిలు జరుపోకోవడమే కాకుండా వారి జీవితాల నుంచి స్ఫూర్తి పొంది వ్యవస్థలో మార్పు తెచ్చేందుకు కృషిచేయలన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత చేతి వృత్తుల ఐక్య వేదిక నాయకులు శీలం వెంకటేశ్వర్లు,దొగుపర్తి కృష్ణ, బొడ్డు ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు పూలే

విశాలాంధ్ర - చీరాల : బలహీన వర్గాలకు అండగా నిలబడి జీవిత చరమాంక వరకు పోరాడిన పోరాట యోధుడు మహాత్మా జ్యోతిబాపూలే అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దేవరపల్లి రంగారావు అన్నారు.మంగళవారం జ్యోతిబాపూలే 133వ వర్ధంతి సందర్భంగా స్థానిక గడియార స్తంభం కూడలిలో ఉన్న జ్యోతిబాపూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ పూలే అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళ విద్య కోసం కృషి చేసాడన్నారు.పూలే అతని భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని,మహిళలకు,తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు నెలవుగా ప్రసిద్ధి చెందారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు పేర్లి బుజ్జిరాజు,మండల అధ్యక్షులు యర్రకుల శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ వేటపాలెం మండల అధ్యక్షులుయెనుమల సూర్య ప్రదీప్,కర్రెద్దుల సురేష్, పట్టణ అధ్యక్షులు బండ్లమూడి విజయ్ కుమార్, పీటర్ రమేష్,మేరిగ రమేష్ బాబు,షేక్ మస్తాన్,షేక్ బాషా, రహమ్మత్ అలీ,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ఎమ్మెల్సీ సునీత ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని దేశాయిపేట పంచాయతీ ఇమామ్ నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి 20వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్సీ పోతుల సునీత దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని కమిటీ వారికి భరోసా ఇచ్చారు.సుమారు 3000 మందికి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించి అమ్మవారికి విరాళాలు అందజేశారు.సాయంత్రం గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.కార్యక్రమాలను కమిటీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు,మల్లెం అంజమ్మ మేడిశెట్టి నాగేంద్రం,చల్లా శ్రీనివాసరావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

మాతృ మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో మాతృ మరణాలు తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మాతృ మరణాలపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లాలోని ప్రభుత్వ,ప్రవేట్ హాస్పిటల్స్‌ను తనిఖీలు చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో మాతృ మరణాలు జరిగిన హాస్పిటల్స్ వైద్యులను సమావేశానికి హాజరు కావాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, డిస్ట్రిక్ట్ హాస్పిటల్ కో-ఆర్డినేటర్ శశి కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా,డాక్టర్.సునీతా, డాక్టర్.రామకృష్ణ, వైద్యులు పాల్గొన్నారు.

యువగళం యాత్రలో వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : అమలాపురంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో బాపట్ల టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేగేశనతో లోకేష్ కొంతసేపు ముచ్చటించారు. బాపట్లలో మీ పనితీరు భేష్ అని మీ గెలుపు ఖాయమని సమచారం వచ్చిందన్నారు. విశ్రమించకుండా మెజార్టీ ఎక్కువ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలన్నారు.

ఇసుక మాఫియా అరికట్టండి: గాదె

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్లలో జరుగుతున్న ఇసుక మాఫియాను అరి కట్టాలని మాజీమంత్రి వైసీపీ సీనియర్ నాయ కులు గాదె వెంకటరెడ్డి ఆరోపించారు. పట్టణంలో తన స్వగృహంలో మంగళవారం పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇసుక తవ్వకాలు, రవాణా విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. నియోజకవర్గంలోని కొంతమంది పెద్దలు అసైండ్ భూములను తక్కువ ధరకు లీజుకు తీసుకొని ఇష్టానుసారంగా ఇసుక తరలించి దోచుకుంటున్నారన్నారు. ఇసుక తవ్వకాలను అడ్డుకుని నియంత్రించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా బాపట్ల పట్టణంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని కొంతమేర ఎస్పీ అదుపు చేసినప్పటికి కొన్ని కాలేజీల వద్ద విక్రయాలు జరుగుతున్నాయన్నారు. పోలీసులు అదుపు చేయాల్సిన అవశ్యకత ఎంతైన ఉందన్నారు. బాపట్లను జిల్లాగా చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. బాపట్లలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. పట్టణంలోనే కొంత అభివృద్ధి జరిగిందని నియోజకవర్గంలోని మూడు మండలాలైన బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీనాయకులు గాదె మధుసూధన రెడ్డి,అల్లం గోపికృష్ణ,జిల్లా శ్రీనివాసరావు,చింతా కిషోర్, జి.గిరిజారాణి, గోవతోటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

యువకుని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పేరలి అడవిలోని సముద్రం పొగరు వద్ద గుర్తుతెలియని మృతదేహం ఉందని పశువుల కాపరులు ఇచ్చిన సమాచారం మేరకు పేరలి విఆర్‌ఓ శివారెడ్డి మంగళవారం తమకు ఫిర్యాదు చేశారని ఎస్సై శివయ్య తెలిపారు. ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా సుమారు 30 సంవత్సరాల వయసుగల యువకుని మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉందని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించామని మృతుని కుడి చేతి పై హృదయం ఆకారంలో పచ్చబొట్టు ఉందని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

పూలే ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమసమాజ స్థాపనకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పోలీస్ జిల్లా ప్రధాన కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమసమాజ స్థాపనకు విశేష కృషి చేశారన్నారు.పూలే ప్రజలలో అనాదికాలంగా పాతుకుపోయిన వివక్షలను నిర్మూలించుట కొరకు తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు.ముఖ్యంగా వితంతు పునర్వివాహం గురించి ప్రజలలో చైతన్యం తీసుకొచ్చారన్నారు.దీనబంధు అనే పత్రిక ద్వారా పేదలు,కార్మికుల సమస్యలు సమాజానికి తెలిసేలా చేశారన్నారు.అణచివేతకు గురైన బడుగు,బలహీన వర్గాల ప్రజలలో ఆత్మ స్థైర్యం నింపి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడన్నారు.పూలే విద్య వివక్ష,పేదరికం,ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి,కుల, మత రహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారన్నారు.అనారోగ్యంతో 1890 నవంబర్ 28న అయన తన తుది శ్వాస విడిచారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిబా పూలే తన గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పతనం సులభంగా అర్థమవుతుందన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమసమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ పి.మహేష్,అడ్మిన్ ఆర్ఐ ఎల్.మన్మథ రావు,వెల్ఫేయిర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్,హోమ్ గార్డ్స్ ఆర్.ఐ ఎల్. గోపీనాథ్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై శిక్షణ

విశాలాంధ్ర - బాపట్ల : వ్యవసాయ ఆధారిత పరిశ్రమల శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఉత్తమ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే అవకాశాన్ని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కల్పిస్తుందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. శ్రీనివాసరావు అన్నారు. కళాశాలకు చెందిన 10 మంది బి.యస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు హైదరాబాద్‌లోని నీరు ,భూమి యాజమాన్య శిక్షణ,పరిశోధన సంస్థలో శిక్షణకు ఎంపికయ్యారన్నారు. వ్యవసాయ విధానంలోని సూక్ష్మత,నీటి యాజమాన్య పద్ధతులలో వారికి అవగాహన కల్పించేందుకు శిక్షణ దోహదపడుతుందన్నారు. 5గురు విద్యార్థినీ విద్యార్థులు హైదరాబాదులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్‌లో శిక్షణకు ఎంపికయ్యారని,ఈ శిక్షణ డిసెంబర్ 1వ తేదీ నుండి డిసెంబర్ 21వ తేదీ వరకు 21 రోజుల పాటు ఉంటుందన్నారు. సుస్థిర వ్యవసాయం కోసం మొక్కల ఆరోగ్యం నిర్వహణపై నైపుణ్యాభివృద్ధి కోసం వారికి శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. పూర్తి మెరిట్ ఆధారంగా శిక్షణకు ఎంపికజేయడం జరిగిందన్నారు.సంస్థాగత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా శిక్షణ ఇస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.డి.పి, ఎన్.ఎ.హెచ్.ఎ.పి.కో-ఆర్డినేటర్లు డాక్టర్ కె.చంద్రశేఖర్, డాక్టర్ వి.సీతారాంబాబు,డాక్టర్ బి. రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - నిజాంపట్నం : జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నికను మంగళవారం యుటిఎఫ్ నిజాంపట్నం మండల కార్యాలయంలో నిర్వహించారు.ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షులుగా శివన్నారాయణ (జెడ్పీ హైస్కూల్ నిజాంపట్నం ప్రధానోపాధ్యాయులు),అధ్యక్షులుగా దబ్బుకూటి హరిబాబు(ఎంపీపీఎస్ ఏజికే పేట),సహాధ్యక్షులుగా పి.ఏడుకొండలు (ఎంపీపీఎస్ ప్రజ్ఞం), ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ (జడ్పీహెచ్ఎస్ నిజాంపట్నం), కోశాధికారిగా ఎండి హుస్సేన్ (ఎంపిపిఎస్ శివపురం), సభ్యులుగా యు.కుమార్ (ఎంపీపీఎస్ ధర్వేష్ పాలెం),చంద్రయ్య (ఎంపియుపిఎస్ కొమరోలు), అబుల్ మాలిక్ (ఎంపీపీఎస్ హెచ్ దబ్బ్యా నిజాంపట్నం), సత్యనారాయణ (జడ్పీహెచ్ఎస్ పెద్దూరు), ఎం.విజయలక్ష్మి (ఎంపీపీఎస్ మెయిన్ నిజాంపట్నం)లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జే.వినయ్ కుమార్ మాట్లాడుతూ మూఢాచారాలను పారదోలటం,విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి జన విజ్ఞాన వేదిక ఎంతో కృషి చేస్తుందని చెప్పారు.నూతన అధ్యక్షులు దబ్బుకూటి హరిబాబు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సహకారంతో విద్యార్థులకు ఉపయోగకరమైన పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సి.హెచ్ బాపయ్య,యుటిఎఫ్ నిజాంపట్నం మండలం అధ్యక్షులు కే.రాజేష్,ప్రధాన కార్యదర్శి గణేష్‌రావు తదితర ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

క్రీడలతో మానసిక వికాసం

- అట్టాహాసంగా క్రీడా పోటీలు
- ప్రారంభించిన ఉపకులపతి

విశాలాంధ్ర - బాపట్ల : ఆరోగ్య పరిరక్షణకు,మానసిక వికాసానికి యువతకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని,ఆటల పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు టీమ్‌వర్క్ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్‌జి.ఆర్.శారదా జయలక్ష్మి దేవి అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర్భాగ అనుబంధ అంతర కళాశాలల క్రీడలు,ఆటలు, విభాగాలలో ప్రథమ దశ పోటీలకు ముఖ్య అతిధిగా పాల్గొని,పావురాలను,బెలూన్లను ఎగురవేసి పోటీలను ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ ఆత్మ విశ్వాసాన్ని, మనో నిబ్బరాన్ని పెంచుకోవడానికి, పోటీతత్వంతో ఎదగడానికి క్రీడలు, ఆటలు అత్యుత్తమ మార్గాలని,ఇవి మానవ సంబంధాల మెరుగుదలకు అవకాశాన్ని కల్పిస్తాయనున్నారు.పోటీలలో గెలిచినా,ఓడినా సమంగా తీసుకోవాలని, తదుపరి గెలుపు కోసం ప్రణాళికలను రూపొందించుకోవాలని,విభేదాల జోలికి పోకుండా ఉల్లాసంగా ఆడుకోవలసిందిగా సూచించారు. విద్యార్థుల మధ్య చెలరేగే సంఘర్షణలను సైతం క్రీడల్లో కలిసి మెలసి పాల్గొనడం ద్వారా నిరోధించవచ్చన్నారు.విశ్వ విద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలకు క్రీడలకు సంబంధించిన వసతుల మెరుగుపరుస్తామని తెలిపారు. బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గంధం రవీందర్ వ్యవసాయ ఆవశ్యకతను, ప్రాముఖ్యతను కొనియాడారు. దేశ ప్రజలకు ఆహారాన్ని అందించేందుకు,వారు ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతున్న రైతులను, శాస్త్రవేత్తలను, విద్యార్థులను అభినందించారు.వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాస రావు స్వాగతోపన్యాసం పలుకుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడల పోటీలలో 18 కళాశాలలకు చెందిన 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని వారికి అన్ని వసతులు కల్పించబడ్డాయన్నారు.వ్యవసాయ విశ్వ విద్యాలయం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, రాష్ట్ర విభజన అనంతరం లాక్‌డౌన్ సంవత్సరాన్ని మినహాయించి వరుసగా ఆరు సార్లు ఈ క్రీడలను నిర్వహించడం జరిగిందన్నారు.విద్యార్థులు ఈ క్రీడల్లో చురుకుగా పాల్గొని విశ్వ విద్యాలయానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సభకు అధ్యక్షత వహించిన డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ పి. సాంబశివరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామారావు, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్.డి.స్మిత్, డాక్టర్. ఎన్.టి.ఆర్ కాలేజీ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ డాక్టర్. వై.రాధ,విశ్వ విద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రవికాంత్ రెడ్డి,ఆఫీసర్ ఇంచార్జి ఆఫ్ స్టూడెంట్ యాక్టివిటీస్ డాక్టర్ టి.వి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

విశాలాంధ్ర - మార్టూరు : చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఉప్పుటూరి మురళీకృష్ణ,డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. మంగళవారం మార్టూరులో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ వీరన్నపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి తాడివలస మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లో ముందుండాలని చదువుతోనే సాధ్యమని ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు కష్టపడి ఉన్నత చదువులు చదివించాలని అలా చదివించినప్పుడే సమాజంలో గుర్తింపు గౌరవం దక్కుతుందని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.నాయిబ్రాహ్మణ సమాజానికి కామాక్షి కేర్ హాస్పిటల్ చీరాల నందు పూర్తిస్థాయిలో రాయితీ కల్పించి వైద్యం అందజేస్తానని సభాముఖంగా తెలియజేశారు.నాయి బ్రాహ్మణ పేద విద్యార్థికి చదువు నిమిత్తం సభాముఖంగా రూ.40 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర సచివాలయ ఉద్యోగస్తుల సంఘ మాజీ అధ్యక్షుడు ఉప్పుటూరి మురళీకృష్ణ,గుంటుపల్లి నాగేశ్వరరావు వల్లూరి కోటేశ్వరరావు,పిల్లుట్ల సుధాకర్,ఆంధ్రప్రదేశ్ వివాహ వేదిక కన్వీనర్ రాఘవరావు,విజయ రాఘవ,మద్దిరాల గంగాధర్,మార్కాపురం వెంకటరామారావు,మాజీ ఎస్ఐ మధు,శ్రీలత,శ్రీరామ్ మూర్తి పాల్గొని, మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా ఒకరికి ఒకరు సహకరించాలని పిలుపునిచ్చారు. మార్టూరు నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్టూరు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు ఉప్పుటూరి మదన్,సుబ్బారావు,నరేష్,రామాంజనేయులు,అజయ్,ఓంకార్, అఖిల్,పూర్ణ,ఎం.వెంకటేష్, పి.వెంకటేష్ ,శ్రీనివాసరావు.ఉప్పుటూరి పవన్, ఉప్పలపాటి అశోక్,చన్నుపల్లి మారుతి రావు,ఎం. సాయి,మధు, జాగర్లమూడి వెంకటేశ్వర్లు,అవుల రామ రావు,ఎన్.సాయి,హనుమంతరావు,నాయి బ్రాహ్మణ సంఘ యూత్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIITH ADDITIONAL DISTRICT JUDGE COURT : : ONGOLE

EP No. 576 / 2019
IN
ARBITRATION CASE NO : 173 / 2018

Between:-
M/s. Shriram City Union Finance Ltd., Ongole
Rep.by its G.P.A. Holder **P. Sreenu Basha,**
S/o. Khasim Khan, aged about 47 years,
R/o.Ongole. **D.Hr./Claimant**
Vs
Kancharla Veera Swamy& 2 Others ....**J.Drs./Respondents**

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు నందు **తేది. 19-12-2023** న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్థిని వేలంలో పాల్గొని పాడదలచినవారు పై కోర్టు నందు ది. **19-12-2023** న హాజరై వేలం పాడుకొనవచ్చును.

స్థిరాస్థి షెడ్యూలు : Prakasam District- Ongole Registration District - Parchur Mandal and Sub-District - Parchur Gram Panchayat - Parchur Village - 14th Block, Door No. 14-52, Assessment No. 3211 without Door Number - S.No.346/1- R.C.C Building - An extent of 298 3/4 sq. yds. or 250.95 sq.mts. of site and in this, R.C.C. Building measuring 1325 sq.ft with doors, door frames, windows, electrical fittings, service connections etc. **Bounded by:- East** : K. Kumaraswamy : 31.6 feet, **West** : House of P. Rajani : 33 feet, **North** : Panchayat Road : 84.6 ft, **South** : Land of C. Appaiah : 82.3 feet

DHR VALUE : 35,00,000/-
AMINA VALUE: 35,00,000/-
HEARING DATE : 19-12-2023
FURTHER HEARING : 26-12-2023

పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు.